06ATP10_06ATP10.qxd 10-11-2024 PM 11:04 Page 1



# దాన గుణానికి, దాత్రుత్వానికి సాటిలేని పద్మశ్రీ రతన్ టాటా



రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

దానగుణానికి, దత్రుత్వానికి సాటిలేని పద్మశ్రీ రతన్‌టాటా సేవలు చిరస్మరణీయమని, టాటాకి భరతరత్న ఇచ్చి శ్రద్దాంజలి అర్పించాలని, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్‌చౌదరి పేర్కొన్నారు. శ్రీరతన్ టాటా మృతి భారతదేశానికే, పారిశ్రామిక రంగానికి తీరని లోటని, ఆయన సంతాప సభ స్థానిక చల్లా కాంప్లెక్స్‌లో జిల్లా వినియోగదారుల సంఘం గౌరవాద్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం చల్లాకిషోర్ చౌదరి, జర్నలిస్ట్ లింగప్రసాద్, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, స్ఫూర్తి ఫౌండేషన్ ఛైర్మెన్ నాప నరసింహులు మాట్లాడుతూ టాటా తన వ్యాపారాలలో, రాబడిలో 90శాతం ప్రజలకు ఇవ్వడం చాలా గొప్ప మనిషి అని, ఎంతో దానగుణం ఉన్న టాటా లేకపోవడం నిరుద్యోగులకు తీరని లోటని కొనియాడారు. టాటాకి భారత రత్న ఇవ్వడం సముచితం అని అందు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ఇంజినీర్ నారాయణ, టీచర్స్ ఎస్టియు మల్లికార్జున, కె.సతీష్‌కుమార్, రోజ్లీ రాజేష్, ఆర్‌టిసి కంట్రోలర్ మర్రిస్వామి, చాపిరి హనుమంతరెడ్డి, ఉత్తమ వ్యాయామ ఉపాద్యాయులు కిరణ్‌చౌదరి, మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, బాబా, వెటర్నరీ మల్లి, ఉద్దేప్ సింహ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వం పొందండి

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త



సభ్యత్వ నమోదులో పాల్గొన్న తెదేపా నాయకులు

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలేని సురేంద్రబాబు ఆదేశాలతో 65,66 పోలింగ్ బూత్ గరీబునగర్‌లో ఆదివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయడానికి సభ్యత్వం గురించి 100రూపాయలు కడితే సభ్యత్వ నమోదుకు ఐదు లక్షల రూఏపాయల ప్రమాద బీమా సౌకర్యం టిడిపి సభ్యత్వం పొందిన వారికి అంత్యక్రియలకి రూ.10వేలు అందచేయడం జరుగుతుందని, విద్యా, వైద్యం, ఉపాధి సహాయం, లబ్దిపొందగలరు అని మైనార్టీ నాయకుడు షామీర్‌బాష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇటుకుల రామాంజినేయులు, మాజీ కోఆప్షన్ అన్వర్‌బాష, మాజీ కౌన్సిలర్ కొల్లాపూర్, మాజీ కోఆప్షన్ మునీర్‌బాషా, చంద్రశేఖర్, బార్గవ్, సోస్టర్ డీలర్ జిలాన్, స్టోర్ డీలర్ చంద్రశేఖర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ప్రజలకు ప్రమాద బీమా గురించి వివరించారు.

# విద్యుత్ ట్రూఆఫ్ చార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలి. సిపిఎం



కరపత్రాలను పంచుతున్న సీపీఎం నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక దేవిరమ్మ కాలనీ, ఆర్డీటి ఆసుపత్రి ప్రాంతాలలో ఈ నెల 14వ తేదీ ప్రజా సమస్యలపై జరుగు సీపీఎం ప్రజాపోరు ధర్నాను జయప్రదం చేయాలంటూ సీపీఎం నాయకులు కరపత్రాలను పంచుతూ విద్యుత్‌చార్జీలను ప్రభుత్వమే భరించాలని, పెరిగిన నిత్యావసర సరుకులను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటి సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్‌చార్జీలు పెంచబోమంటూనే తక్షణం ట్రూఆఫ్ చార్జీల పేరుతో రూ.6,400కోట్లు భారాన్ని చంద్రబాబు ప్రభుత్వం ప్రజలపై వేయడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. పెరిగిన ధరలను, నిరుద్యోగం, మహిళలు, పిల్లలు పై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయకుండా చూడాలని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాకా నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయని వేచిచూస్తున్నారు కానీ డిఎస్సీ వాయిదా పడింది. అలాగే గ్రూప్-1, గ్రూప్-2 అభ్యర్థులు కోచింగ్ సెంటర్లకే పరిమితమవుతున్నారు. ప్రభుత్వం వెంటనే రిక్రూట్ వమెంట్ ప్రారంభించి ఉద్యోగాలు, ఉపాధి చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య యత్నం



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు శైలజ

డి.హీరేహాళ్, నవంబర్ 10 ప్రభాతవార్త

డి.హీరేహాళ్ మండలంలోని మురడి గ్రామానికి చెందిన శైలజ ఆదివారం ఉదయం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నంకు పాల్పడినట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే మురడి గ్రామంలో నివాసముంటున్న బాధితురాలు తన అక్క భర్త గంగాధర్‌ను సంవత్సరం క్రితం ప్రేమించి రెండో వివాహం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. తన భర్త, అక్క మౌనికతో కలిసి మురడిలో కాపురం ఉంటున్నారని, అక్క భర్తను పెళ్లి చేసుకోవడంతో తల్లిదండ్రులతో పాటు అక్క భాధపడుతుందని, ఈ సంఘటనకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. తెల్లవారుజామున తమ ఇంటి బయట పెట్రోల్ పోసుకొని నిప్పటించుకోగా అది గమనించిన కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారు మంటలను ఆర్పి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులు చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారని బాధితురాలు పుట్టినిల్లు విడపనకల్లు మండలంలోని గాజుల మల్లాపురం అని ఎస్సై చెప్పారు.

# ప్రత్యేక ఓటరు నమోదులో తహాశీల్దారు

అగళి, నవంబర్ 10 ప్రభాతవార్త

ప్రభుత్వం 18 సంవత్సరాలు పైబడిన వారికి ప్రత్యేకంగా ఓటు హక్కును కల్పించడానికి శనివారం, ఆదివారం రోజు ఆయా బిఎల్ఓల పరిధిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించిందని తహాశీల్దారు సుబ్బారావు తెలిపారు. రెండు రోజులపాటు స్పెసల్ డ్రైవ్ నిర్వహజంచామని ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, బిఎల్ఓలు, పంచాయితీ కార్యదర్శిలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు శిబిరాలను తనిఖీ చేసిన ఆర్డీఓ



ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ ఆనంద్‌కుమార్

పెనుకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని ఓటర్ నమోదు శిబిరాలను ఆర్డీఓ ఆనంద్‌కుమార్ ఆదివారం తనిఖీ చేశారు. స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 భాగంగా శని,ఆదివారాల్లో జరుగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. బాలికల ఉన్నత పాఠశాలలోని 166,167,168లను, గవర్నమెంట్ హైస్కూల్‌లో 154 మరియు 155పోలింగ్ కేంనరదాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 భాగంగా ఈ నెల 9,10,23 మరియు 24వ తేదీలలో పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో 265పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ అధికారులు వారి వారి పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఉంటారని, వారి దగ్గర 18సంవత్సరాలు నిండిన యువత తమ ఓట్లను ఫారం 6నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఫారం 7నందు ఎవరైనా చనిపోయినవారు మరియు శాశ్వతంగా గ్రామం వదిలిన వారు ఉంటే తెలియజేయాలన్నారు. ఓటరు జాబితాలో ఫోటో కరెక్షన్స్, పేరు మరి ఏ ఇతర కరెక్షన్స్ ఉన్న ఫారం 8ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ తహాసీల్దార్ కె.శ్రీధర్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సి.గణేష్‌కుమార్ మరియు బిఎల్ఓలు పాల్గొన్నారు.

# పోలీసుల దాతృత్వం

- విద్యార్థి గౌతమ్ చికిత్సకు రూ.10వేలు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం చేస్తున్న సీఐ జయనాయక్, ఎస్సై బాలరాజు

రాయదుర్గం, నవంబర్ 10 ప్రభాతవార్త:

రాయదుర్గం మండల పరిధిలోని కాశీపురం గ్రామానికి చెందిన గౌతమ్ రెండవ తరగతి విద్యార్థి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్, ఎస్సై బాలరాజు మరియు పోలీసులు గౌతమ్ వైద్య ఖర్చుల కోసం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి కొట్రేష్‌కు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇలాంటి పేద కుటుంబానికి అండగా నిలవాలని రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్‌ను కోరగా ఆయన తక్షణమే స్పందించి తోటి కానిస్టేబుల్ తోపాటు తలో చేయి వేసి ఆ విద్యార్థికి రూ.10వేలు సహాయాన్ని అందించజడం జరిగిందన్నారు. ఆ తల్లిదండ్రులు బాధను ఆవేదను అర్థం చేసుకొని ప్రతి ఒక్కరూ సహాయం చేసి ఆ విద్యార్థి ప్రాణాలు నిలవాలని, ప్రతిఒక్కరు కోరుకుందామని సీఐ తెలియజేశారు.

# ఆందోళన కార్యక్రమం కరపత్రాలు విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు

రాయదుర్గం, నవంబర్ 10 ప్రభాతవార్త

పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేయాలని ఈ నెల 18వ తేదీన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(బికెఎంయు) ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం వద్ద ఆందోళన కార్యక్రమం కరపత్రాలను ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం.నాగార్జున, ఏపి రైతు సంఘం తాలుకా కార్యదర్శి నరసింహులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాలల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు అందించడం జరిగిందని, అందులో చాలా మంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలోన్ల రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని ఎన్నికల హామీ అనంతరం ఇచ్చిన హామీని త్వరితగతిన ప్రారంభించాలని, ప్రతి పేద ఇంటికి రూ.4లక్షలు చొప్పున ఇస్తామని చెప్పడం కూడా జరిగిందన్నారు. కావున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఈ నెల 18వ తేదీన వ్యక్తిగత అర్జీలు సమర్పణను గ్రామ సచివాలయం వద్ద ఆందోళన కార్యక్రమాలు చేట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కొట్రేష్, మండల కార్యదర్శి దుర్గన్న, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా కోశాధికారి ఆంజినేయులు, సిపిఐ నాయకులు మారెప్ప, భద్రి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న సభ్యులు

రాయదుర్గం రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని శ్రీ రామకృష్ణ వృద్ధాశ్రమంలో ఆదివారం శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేకల రాము 3వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సంస్థ సభ్యులు మాట్లాడుతూ సందర్భం ఏదైనా కానీ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులతో సంతోషంగా గడపాలని రాయదుర్గం పట్టణానికి చెందిన రాము కుటుంబ సభ్యులు మా సంస్థ సభ్యులను సంప్రదించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం అనూష; ఉమాదేవి, అభి, గురు, రవళి, కిరణ్, అంజి, శ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# శెట్టూరు టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ ఆత్మహత్య

బ్రహ్మసముద్రం, నవంబర్ 10 ప్రభాతవార్త

శెట్టూరు మండల పరిధిలోని కనకూరు గ్రామంలో టెక్నికల్ అసిసెట ంట్‌గా విధులు నిర్వహిస్తున్న గుడిబండ మండలం కెకె పాళ్యం గ్రామవాసి రమేష్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న బ్రహ్మసముద్రం నోడల్ అధికారి (డ్వామా ప ఐడి) సలీం బాషా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాలులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలియ వలసి ఉంది.

# సాయిబాబా పోరాటస్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

- సంస్మరణసభలో ప్రజా సంఘాల నాయకులు



సంస్మరణసభలో మాట్లాడుతున్న నాయకులు

గుంతకల్లు, నవంబర్ 10 ప్రభాతవార్త

పీడిత ప్రజల ఉద్యమకారుడు ప్రొఫెసర్ సాయిబాబా పోరాటస్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించనున్నట్లు ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం సిపిఐఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ కార్యాలయంలో సాయిబాబా సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మోడి ప్రభుత్వం అమలు చేస్తున్న పాసిస్ వ్యతిరేక విధానాలను ఎండగట్టినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. 1967 జూలై 24న ఆంధ్రప్రదేశ్‌లోని అమలాపురంలో జన్మించిన సాయిబాబా తన 28వ ఏటనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రవేశించి విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తిగా ప్రజా ఉద్యమాలను నడిపారని గుర్తుచేశారు. ఆయనపై క్రూరమైనచట్టాలను ప్రయోగించి పదేళ్లపాటు అక్రమంగా జైలులో నిర్భందించారన్నారు. తల్లి మరణిస్తే కూడా కోర్టు పెరవల్ ఇవ్వడానికి నిరాకరించిందన్నారు. నాగపూర్ బెంచ్ 2024 మార్చిలో ఆయనను నిర్దోషిగా తీర్పు చెప్పడం కొసమెరుపన్నారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, సిటిజన్ ప్రోగ్రేషన్ ఫోరం కార్యదర్శి తారకేష్, ఓపిడిఆర్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, నాయకులు ఆదినారాయణ, శ్రీనివాసులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు స్వామిదాస్, జిలాన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రాలు విడుదల



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

గుంతకల్లు, నవంబర్ 10 ప్రభాతవార్త

ఈ నెల 16న అనంతపురంలో తలపెట్టిన ఆత్మీయసదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం స్థానిక అంబేద్కర్ భవనంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సదస్సుకు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ హాజరుకానున్నట్లు నాయకులు తెలిపారు. ఎస్‌సి వర్గీకరణ అంశంపై చర్చించన్నుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణిభూషణ్, మోహన్, నరసింహులు, రామాంజినేయులు, వీరరాజు, రామదాసు, ముండ్లమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కమ్మ సేవాసంఘం నూతన కమిటీ ఏర్పాటు



నూతన కమిటీ ఏర్పాటైన దృశ్యం

గుత్తి, నవంబర్ 10 ప్రభాతవార్త

గుత్తి మండల కమ్మ సేవా సంఘం నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా గోపినటి సురేంద్ర, న్యాయవాది మల్లికార్జునలతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎంపికైంది. స్థానిక మన్రో సత్రం ప్రాంగణంలో సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా పయ్యావుల కేశన్న, ఉపాధ్యక్షులుగా సర్పంచు భరత్, నారాయణస్వామి, లక్ష్మినారాయణ, కోశాధికారిగా రమేష్, సహాయ కార్యదర్శిగా నడిపినేని గిరిప్రసాద్‌నాయుడు, తదితరులతో కమిటీ ఏర్పాటైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సామాజిక వర్గంలో వెనుకబడిన వారి అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. సంఘం అభివృద్ధికి పాటుపడతామని వారు పేర్కొన్నారు.

# తెలంగాణ గడ్డపై మెరిసిన గుత్తి కళాకారులు



అవార్డు పొందిన గుత్తి నృత్య కళాకారులు

గుత్తి, నవంబర్ 10 ప్రభాతవార్త

ఆదివారం హైదరాబాద్‌లోని సరస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగిన రాష్ట్రస్థాయి నృత్యప్రదర్శనలో గుత్తిలోని ఆర్‌ఆర్ డ్యాన్స్ అకాడమీకి చెందిన రితిక, కుంట్లపల్లి భార్గవ్, షర్వానంద్, రాహుల్, భార్గవ్‌నాయుడు ఇంగ్లీష్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించారు. ఈ వరల్డ్ రికార్డును ప్రముఖ నృత్య గురువులు డాక్టర్ తాళ్లపాక సందీప్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ రికార్డు సాధించడం పట్ల ఆర్‌ఆర్ డ్యాన్స్ అకాడమీ డ్యాన్స్ మాస్టర్ రవి మాట్లాడుతూ విశ్వ ఆర్ట్స్, ఆర్‌కె కళా ఫౌండేషన్ వారు నిర్వహించిన ఈ నృత్యప్రదర్శనలో పాల్గొని ఇంగ్లీష్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు అవ్వడం చాలా సంతోషంగా వుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల కళాకారులు, ప్రముఖులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదు కార్యక్రమం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 10 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మున్సిపాలిటి పరిధిలోని 7వ వార్డులో ఓటర్ల మార్పులు, చేర్పులు మరియు కొత్త ఓటర్లను నమోదు కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా లబ్దిదారుల నుండి వచ్చిన అర్జీలను అధికారులు స్వీకరించి, ఓటర్ల నమోదును క్షుణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లోకేష్, తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఒంటిమిద్ది సత్తి మరియు తెలుగు యువత మణితేజ, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ మరియు డిప్యూటి తహాసీల్దార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





ఓటర్ల నమోదు చేస్తున్న అధికారులు

# మహదేవ్ ఫెర్టిలైజర్స్ దుకాణంలో చోరీ

- తాళాలు బద్దలుకొట్టి క్యాష్ బాక్స్‌లోని రూ.70వేల నగదు అపహరణ
- షాపులోని సీసీ కెమెరాలో స్పష్టంగా నమోదైన చోరీ దృశ్యాలు





పట్టణంలోని చోరీ జరిగిన మహదేవ్ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణం



సీసీ కెమెరాలో నమోదైన చోరీకు పాల్పడిన దొంగ

ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని బాలాజీ సినిమా హాల్‌కు ఎదురుగా ఉన్న మహదేవ్ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో ఆదివారం తెల్లవారుజామున చోరీ జరిగింది. దుకాణంలోని క్యాష్ బాక్సులోవున్న 70వేల రూపాయల నగదును దొంగలు అపహరించుకొని వెళ్లారు. దుకాణం యజమాని బోయ రాము, పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...ఇద్దరు దొంగలు తొలుత దుకాణం షట్టర్‌కు వేసిన తాళం బద్దలు కొట్టగా ఒక దొంగ బయట ఉండగా మరొక దొంగ దుకాణం లోపలికి వెళ్లి తన వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్‌తో క్యాష్ పెట్టెను మెండి అందులోని 70వేల రూపాయల నగదును దుకాణంలోని ఒక అట్టపెట్టెలో వేసుకొని వెళ్లడం దుకాణంలోని సీసీ కెమెరాల్లో స్పష్టంగా నమోదైంది. కాగా దుకాణం లోపలికి వచ్చిన దొంగ క్యాష్ పెట్టెలో నగదును అపహరించే సమయంలో కొంత మోత్తాన్ని తన ప్యాంటు లోపల దాచుకొని బయట ఉన్న మరొక దొంగకు తెలియకూండా జాగ్రత్త పడటం విశేషంగా చెప్పాలి. దుకాణం యజమాని రేణుమాకుపల్లి బోయ రాము పిర్యాదుతో పోలీసులు చోరి జరిగిన దుకాణాన్ని పరిశీలించి సీసీ కెమెరా దృశ్యాలను సేకరించి వాటి ఆధారంగా దర్యాప్తు మోదలు పెట్టారు. కాగా ఈనెల 6వ తేదీన తెల్లవారుజామున విడపనకల్లు మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్స్, జనరల్ స్టోర్స్‌లో చోరీలకు పాల్పడిన దొంగలే ఇక్కడ కూడా చోరి చేసి ఉంటారా అన్న కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా సమస్యలపై 14న 'ప్రజా పోరు' ధర్నాలు

- వాల్ పోస్టర్లను విడుదల చేసిన సీపీఎం నాయకులు



ప్రజా పోరు వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పెను భారాలు మోపుతున్నాయని ధరలు హద్దు అదుపు లేకుండా పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలు దుర్భారంగా మారుతున్నాయని వీటికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ఆందోళన చేయాలన్న పార్టీ కేంద్ర కమిటీ పిలుపుతో ఈనెల 14న ప్రజా పోరు ధర్నాలు నిర్వహిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, డివిజినల్ కమిటీ కన్వీనర్ ఎ.రంగారెడ్డి, మండల కార్యదరి ్శ ఎన్.మధుసూదన్, రైతు సంఘం డివిజినల్ నాయకులు బి.జ్ఞానమూర్తి తెలిపారు. పట్టణంలోని క్లాక్‌టవర్‌వద్ద వారు పార్టీ ఇతర నాయకులతో కలిసి ప్రజా పోరు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను పెంచబోమంటూనే 6,400 కోట్ల రూపాయల భారాన్ని చంద్రబాబు ప్రభుత్వం ప్రజలపై వేస్తోందని, మరో 11వేల కోట్లు భారాన్ని వచ్చే ఏడాదికి ప్రజలపై వేయడానికి ప్రతిపాదించిందని వాపోయారు. ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని , స్మార్ట్ మీటర్లు బిగింగే యత్నాలను విరమించాలని డిమాండ్ చేశారు. ధర్నాల్లో ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దప్ప, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బెస్త కార్పొరేషన్ ఉంటుందో లేదో ప్రభుత్వం స్పష్టం చేయాలి

ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త



బెస్త పవన్‌కుమార్

రాష్ట్రంలో బెస్త కార్పొరేషన్ ఉంటుందో లేదో ప్రభుత్వం స్పష్టం చేయాలని భారత చైతన్య యువజన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బెస్త పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో 17శాతం కలిగి 14 ఉప కులాలుగా ఉన్న గంగపుత్రులకు కూటమి ప్రభుత్వం బెస్త కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. గత వైఎస్సార్‌సిపి ప్రభుత్వం పేరుకు మాత్రమే బెస్త కార్పొరేషన్ ఏర్పాటుచేసి 72 మంది డైరెక్టర్లు పెట్టి బెస్తలకు సంక్షేమ ఫలాలు అందకుండా చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కార్పొరేషన్ ఛైర్మెన్లు, డైరెక్టర్లు తప్ప నిజమైన బెస్తలు బాగుపడింది లేదన్నారు. రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీను చేపట్టిన కూటమి ప్రభుత్వం రెండవ జాబితాలో బెస్త కార్పొరేషన్ ఊసే లేకుండా చేసి కేవలం అగ్నికుల క్షత్రియ, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్లు మాత్రమే ప్రకటించిందన్నారు. వన్యకుల క్షత్రియ, చిత్తూరు జిల్లాలోగల కుప్పం, శ్రీకాళహస్తి నియోజకవర్గాలకు మాత్రమే పరిమితం చేసిందన్నారు. బెస్త కులం రాయలసీమలోని ఉమ్మడి నాలుగు జిల్లాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఉందని అయినా బెస్త కార్పొరేషన్ మోదటి జాబితాలో ప్రకటించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే బెస్త కార్పొరేషన్ ప్రకటించి బెస్తలకు రాజకీయ ప్రాధాన్యత కలిపంచాలని లేనిపక్షంలో రాయలసీమ వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని బెస్త పవన్‌కుమార్ స్పష్టం చేశారు.

# 16న అనంతపురంలో మాదిగల ఆత్మీయ సదస్సు





విలేఖరులతో మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త

జిల్లా కేంద్రం అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో ఈనెల 16న జరిగే మాదిగల ఆత్మీయ సదస్సు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందక్రిష్ణ మాదిగ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారని దళితులందరూ పెద్దఎత్తున తరలివచ్చి సదస్సును జయ ప్రదం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్, ఎంఈఎఫ్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు సాకే అమర్‌నాథ్ తెలిపారు. సదస్సు జయప్రదం కోసం ఆదివారం వారు వజ్రకరూరు మండల కేంద్రంతోపాటు చాబాలలో గ్రామసభలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేశారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆగస్టు 1న తీర్పు వెలువరించిందని ఈ క్రమంలో మందక్రిష్ణ మాదిగ తొలిసారి జిల్లాకు వస్తున్నారన్నారు. ఆయన పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు బెంజిమన్, జగదీష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల ఏకపాత్రాభినయం, ముఖాభినయం

**-కొనసాగుతున్న నిస్వార్థ ఫౌండేషన్ ఉరగాద్రి బాలోత్సవం పోటీలు**



కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బాషా

**ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త**

జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉరగాద్రి బాలోత్సవాల పోటీలు కొనసాగుతున్నాయి. నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం గానం, నృత్యం, నాటిక, సంప్రదాయ దుస్తులు, ధరించడం, నీతి పద్యాలు, నీతి కథలు, శ్లోకాలు, ఏకపాత్రాభినయం, ముఖాభినయం పోటీలు జరుగగా పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి 500 మందికిపైగా విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలకు ముఖ్య అతిథులుగా అమ్మ తొలిదైవం వ్యవస్థాపకులు, పోలీస్ కమ్యూనికేషన్ ఎస్ఐ పాటిల్ రాజశేఖర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బాషా హాజరయ్యారు. ఆద్యంతం పోటీలను తిలకించి విద్యార్థులకు పలు సూచనలు చేసి అభినందించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 14న జరిగే బాలల దినోత్సవంరోజు ప్రోత్సాహక బహుమతులు అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ ప్రతినిధులు సునీత, జ్యోతి, శ్రీదేవి, నిర్మల, భాగ్య, యుగంధర్, శ్రీనివాస్, బాషా, రాజశేఖర్, నూర్, వేణుగోపాల్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 5న విజయవాడలో హైందవ శంఖారావం

**- ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ సంపర్క ప్రముఖ్ రాఘవేంద్ర**



సభలో మాట్లాడుతున్న ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ సంపర్క ప్రముఖ్ రాఘవేంద్ర

**ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త**

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5న విజయవాడలో జరిగే హైందవ శంఖారావం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆర్ఎస్ఎస్ ప్రాంత సహ సంపర్క ప్రముఖ్ రాఘవేంద్ర పిలుపునిచ్చారు. పట్టణంలోని ఈశ్వరమ్మ ఆలయంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సన్నాహక సభ జరిగింది. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ అన్ని గ్రామాల నుండి హిందూవులను సంఘటితంచేసి హైందవ శంఖారావం కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవహ వినోద్‌కుమార్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో తాగునీటి బోరు ఏర్పాటు



బోరు వేయిస్తున్న గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్, గ్రామస్థులు

**ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త**

వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల గ్రామంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో తాగునీటి బోరు ఏర్పాటైంది. గ్రామంలోని చెరువుకట్టపై బోరు ఏర్పాటు పనులను గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్, ఎంపీటీసీ దాసరి పెన్నోబులు, దాసరి నాగరాజు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించగా నీరు పడింది. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ గ్రామానికి పీఏబీఆర్ నీరు వస్తుందని ఇప్పుడు బోరు వేయించడం ద్వారా ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉపశమనం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రమోద్, జెడ్పీ హైస్కూల్ తల్లిదండ్రుల కమిటీ ఛైర్మెన్ సాకే రామాంజినేయులు, డీలర్ సాకే నరసింహులు, అంబేద్కర్ బాలికల గురుకులం తల్లిదండ్రుల కమిటీ వైస్ ఛైర్మెన్ మండ్ల చంద్రశేఖర్, టీడీపీ నాయకులు కేటి నాగరాజు, బైనే ఎల్లప్ప, ఆనందు, మీనుగ రమేష్, వాటర్‌మెన్ దావీదు, బందారు లక్ష్మన్న, జనసేన నాయకులు నరేంద్ర, జింకమ్మ గారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌లను తనిఖీ చేసిన ఈడీటీ సి.వరప్రసాద్



ఉరవకొండలోని 142వ పోలింగ్ బూత్‌లో బీఎల్ఓతో వివరాలు తెలుసుకొంటున్న ఈడీటీ సి.వరప్రసాద్

**ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త**

స్పెషల్ సమ్మరి రివిజన్-2025లో భాగంగా ఆదివారం రెండవరోజు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జరిగిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ద్వారా ప్రజల నుండి 125 దరఖాస్తులు వచ్చాయని ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ సి.వరప్రసాద్ తెలిపారు. ఉదయం ఆయన పట్టణంలోని 142 పోలింగ్ బూత్‌లో జరుగుతున్న కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. నియోజకవర్గంలోని ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, బెలుగుప్ప, కూడేరు మండలాల నుండి ఫారమ్-6 దరఖాస్తులు 50, ఫారమ్-7 దరఖాస్తులు 11, ఫారమ్-8 సవరణలకు 57 దరఖాస్తులు, ఓటు మార్పునకు 7 దరఖాస్తులు అందాయని ఈడీటీ వివరించారు.

# ఆర్.జి.ఎస్.ఎ కార్యచరణ ప్రణాళికపై శిక్షణా తరగతులు

**ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త**

పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 12, 13 తేదీలు మంగళ, బుధవారాల్లో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఆర్.జి.ఎస్.ఎ కార్యచరణ ప్రణాళిక 2025-26పై రెండు రోజులపాటు శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ బి.వి.రవి ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 12న పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ ఏఈలు, సెర్ప్ ఏపీఎం, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ, వెటర్నరీ అసిస్టెంట్, పీహెచ్‌సీ వైద్యులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఏవో, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, స్వయం సహాయక సంఘాల వీఓ అధ్యక్షులు హాజరు కావాలన్నారు. 13న గ్రామ పంచాయతీల సర్పంచులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీ, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు శిక్షణకు హాజరుకావాలని కోరారు. శిక్షణా కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందని ఎంపీడీఓ వివరించారు.

# నిప్పంటుకొని దగ్ధమైన పశుగ్రాసం

**-రూ.30వేలు ఆస్తినష్టం జరిగిందన్న బాధితుడు**



నిప్పంటుకున్న పశుగ్రాసాన్ని ఆర్పుతున్న దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామంలో ఆదివారం పశుగ్రాసానికి (జొన్న సొప్ప) నిప్పంటుకొని దగ్ధం కాగా 30వేల రూపాయల ఆస్తినష్టం సంభవించింది. గ్రామానికి చెందిన మహరాజు అనే వ్యక్తి తన దొడ్లో పశుగ్రాసాన్ని నిల్వ ఉంచుకోగా ఉన్నఫలంగా నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. దీంతో బాధిత రైతు మహరాజు స్థానిక రైతుల సాయంతో మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తూనే ఉరవకొండ అగ్నిమాపకశాఖకు సమాచారం అందించారు. వారు గ్రామానికి చేరుకొని మంటలను అదుపు చేసి చుట్టుప్రక్కల పాశుగ్రాసం అగ్నికు ఆహుతి కాకుండా నియంత్రించారు. ఎవరో ఉద్దేశపూర్వకంగా పశుగ్రానికి నిప్పుపెట్టి ఉంటారని అనుమానిస్తున్నారు.

# బహు వార్షిక పశుగ్రాసం సాగుకు దరఖాస్తుల ఆహ్వానం

**-పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్**

**ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త**

బహు వార్షిక పశుగ్రాసం సాగుకు ఆసక్తిగల రైతులు దరఖాస్తు చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ ఉరవకొండ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్ సూచించారు. ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 5 ఎకరాలు భూమి కల్గిన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు, చిన్న సన్నకారు రైతులు ఇందుకు అర్హులన్నారు. వ్యక్తిగతంగా రైతులు 10 సెంట్ల నుండి సెంట్ల వరకు పశుగ్రాసాన్ని సాగు చేసుకోవచ్చన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం ద్వారా 50 సెంట్లలో సాగుకు ఏడాదికి కూలీల వేతన, మెటీరియల్‌కు కలిపి 32,992 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. 40 సెంట్లకు 26,394 రూపాయలు, 30 సెంట్లకు 19,795 రూపాయలు, 20 సెంట్లకు 13,197 రూపాయలు, 10 సెంట్లకు 6,599 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తిగవారు దరఖాస్తు ఫారమ్‌తోపాటు జాబ్ కార్డు, పొలం 1బి, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాసు బుక్, రేషన్‌కార్డు జిరాక్సు ప్రతులతో రైతు సేవా కేంద్రాలు లేదా పశు వైద్యులను సంప్రదించాలని డీడీ డాక్టర్ జి.వెంకటేష్ సూచించారు.

# విరబూసిన బ్రహ్మకమలాలు

**-పూజలు నిర్వహించిన ఇంటి యజమానులు**



విరబూసిన బ్రహ్మకమలాలు

**ఉరవకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త**

పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో నివాసముండే రిటైర్డ్ వార్డెన్ చాబాల హనుమంతప్ప ఇంట్లో, రాకెట్ల గ్రామంలోని ముత్తలూరు అనిత ఇంట్లో ఆదివారం బ్రహ్మకమలాలు విరబూసాయి. బ్రహ్మకమలాలు విరమూసిన వెంటనే ఇంటి యజమానులు పూజలు నిర్వహించారు. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మకమలాలపై బ్రహ్మదేవుడు కూర్చుని ఉంటాడని చెబుతారు. అరుదుగా ఏడాదికొకసారి విరబూసే బ్రహ్మకమాలాలు ఇదివరకు హిమాలయా పర్వతాల్లో అరుదుగా లభించిన మొక్క కాగా అది కాలక్రమేనా ప్రతి ఇంటి ఆవరణంలోనూ పెంచడం జరుగుతూ వస్తోంది. ఈ మొక్కపై ఆకులే పువ్వుగా రూపాంతరం చెందుతాయని చెబుతారు.

# నేడు సమావేశాన్ని విజయవంతం చేయండి



గణేష్, గౌడనకుంట జయరాం

**అమరాపురం, నవంబర్ 10 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గం స్థాయి క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డీలర్ల సమావేశాన్ని సోమవారం ఉదయం 10.30 గంటలకు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసినట్లు టిడిపి అమరాపురం మండల కన్వీనర్ గణేష్, మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరాం పేర్కొన్నారు. కావునా ఈ కార్యక్రమానికి మండలంలోని కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డీలర్లు రాష్ట్ర కమిటీ నాయకులు, ప్రస్తుత జెడ్‌పిటిసి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్‌చైర్మన్లు, మాజీ జెడ్‌పిటిసిలు, మాజీ ఎంపిపిలు, సర్పంచులు, ప్రస్తుత ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం అనుబంధ సంఘాల నాయకులు, ఐటిడిపి నాయకులు, తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# గ్రంథాలయ సంస్థ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా సత్యంబాబు

**కంబదూరు, నవంబర్ 10 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా కంబదూరు గ్రంథాలయ అధికారి సత్యం బాబును రాష్ట్ర గ్రంథాలయ సంఘం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ ఉద్యోగుల జీవితాల చెల్లింపులు, వారు పడుతున్న ఇబ్బందులతోపాటు గ్రంథాలయ పని వేళలు మార్పు విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తనతోపాటు ఎంపికైన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జయరాములు ఇతర కార్యవర్గ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

# జూదరులు అరెస్టు

**తాడిమర్రి, నవంబర్ 10 ప్రభాతవార్త**

తాడిమర్రి మండలం తురకవారిపల్లి గ్రామ కొండల్లో జూదం ఆడుతున్న ఆరు మ ందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కృష్ణవేణి తెలిపారు. రాబడిన సమాచారం మేరకు ఆకస్మిక దాడులు నిర్వహించి జూదరులను అరెస్టు చేసి వారి నుంచి 27,600 రూపాయలు స్వాధీనంచేసుకుని సోమవారం కోర్టుకు హాజరు పరుస్తున్నామన్నారు.

# మనోబంధు సేవలను విస్తరిస్తాం

**- ఇండియన్‌రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ**



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**ధర్మవరం రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త**

మనోబంధు ఫౌండేషన్ సంస్థను ఇండియన్‌రెడ్ క్రాస్ ద్వారా విస్తరించడం జరుగుతుందని డాక్టర్ సత్య నిర్ధారణ, డాక్టర్ నరసింహులు, శ్రీ సత్యసాయిజిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛంద సంస్థలతో సమావేశంలో కార్యచరణ ప్రణాళికపై చర్చలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మనోబంధు సేవలను విస్తరించడానికి కార్యక్రమ ప్రణాళికలు సంసిద్ధం చేస్తున్నట్లు వారు తెలిపారు. మానసిక బాధితుల, పునరావాసం కల్పించడానికి ఏపిలో అన్ని జిల్లాలోనూ స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములు చేయడానికి మనోబంధు ఫౌండేషన్ కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహకులు రామప్ప మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేది రాయచోటిలో జరిగే స్వచ్ఛంద సంస్థల సమావేశంలో మరింత చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, తులసిబాయ్, రామన్న, రోటరీ క్లబ్ నరేందర్‌రెడ్డి, జయసింహా, వేణుగోపాల్, రమేష్, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెరువులోకి పడ్డ బాలుడు మృతి



మృతుడిని వెలికితీసిన ఫైర్ అధికారులు

**ధర్మవరం రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ధర్మవరం చెరువు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం తన స్నేహితులతో కలిసి చెరువుని సందర్శించడానికి వెళ్లిన కొందరి వ్యక్తుల్లో అందులో ఒకరు ప్రమాద వశాత్తు మొదటి మరువ దగ్గర కాలుజారి చెరువులోకి పడిపోయారన్న విషయం అక్కడి స్థానికులు ఎన్డీఏ కార్యాలయం తెలియజేయగా హుటాహుటిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్‌బాబు సంబంధిత అధికారులతో కలిసి వెళ్లి బాలుడు ఆచూకీ కోసం ముమ్మర ఏర్పాట్లు చేయగా బాలుడు ఆచూకీ పసికట్టేలోపే మృతిచెందడంతో బాలుడు కుటుంబ సభ్యులు శోక సంద్రంలో మునిగిపోయారు.

# కోవిడ్ సమయంలో రూ.2 వేల కోట్ల అక్రమాలకు పాల్పడిన బీజేపీ

**- ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపణ**

**బళ్లారి, నవంబర్10, ప్రభాతవార్త**



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ హయాంలో కోవిడ్ సమయంలో రూ.2 వేల కోట్లకు పైగా అక్రమాలు జరిగాయని, ఇందుకు సంబంధించి కేసులు నమోదు చేసినట్లు, ఈ కేసులో బీజేపీ పెద్దలు కొందరు జైలుకెళ్లడం ఖాయమని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తెలిపారు. సండూరు ఉప ఎన్నిక ప్రచారం నిమిత్తం రెండు రోజులుగా సండూరు క్షేత్రంలో పర్యటనలో భాగంగా తోరణగల్‌లో పత్రికాగోష్టిలో మాట్లాడారు. తాను ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు విధానసభ సమావేశాల్లో కోవిడ్ కుంభకోణంపై విచారణ జరిపించాలని పట్టుబట్టినట్లు, అయితే ఎటువంటి స్పందన లభించలేదని, కోవిడ్ సమయంలో రాష్ట్రంలో ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ కిట్లు, సామగ్రి కొనుగోలులో భారీ అవినీతి జరిగిందని, దీనిపై సమగ్ర తనిఖీకి ఆదేశించినట్లు, త్వరలో అధీకృతంగా నివేదిక తన చేతికి అందుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఒక కమిటీని నియమించినట్లు, సమగ్ర తనిఖీ జరిపిన కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేశారని, తన చేతికి ఇంకా రాలేదని, అయితే ఎక్కడో నివేదిక అంశాలు లీకేజీ అయినట్లు తెలిసింది. దీనిపై మంత్రివర్గంలో చర్చిస్తామని పేర్కొన్నారు. న్యాయమూర్తి సమర్పించిన నివేదిక ప్రకారం న్యాయస్థానం పట్ల గౌరవం ఉంటే యడియూరప్ప కేసు విచారణ ఎదుర్కొనాలని సవాల్ విసిరారు. మహర్షి వాల్మీకి అభివృద్ధి సంస్థలో నిధుల దుర్వినియోగం విషయమై అధికారులు తప్పు చేయరని తెలిపిన ముఖ్యమంత్రి, సంస్థ నిధులు వివిధ వ్యక్తుల బ్యాంకు అకౌంట్లకు జమ కాగా, ఆ మొత్తం డబ్బును రికవరీ చేశామన్నారు. తనపై ఉన్న ముడా కేసు ఒట్టి బోగస్ కేసు అని, ఈ కేసులో తన పేరిట ఎక్కడా ఆస్తులు లేవని, ఈ కేసును ఎలా ఎదుర్కొనాలో తనకు తెలుసునని చెప్పారు. వాల్మీకి సంస్థ నిధుల గోల్‌మాల్ కేసులో నిందితుడిగా ఉన్న నాగేంద్రకు తిరిగి మంత్రివర్గంలో స్థానం కల్పించే విషయమై ఉప ఎన్నికలు ముగిశాక నిర్ణయం తీసుకుంటామని సీఎం సిద్ధరామయ్య చెప్పారు. అక్రమ మైనింగ్‌లో జైలుకు వెళ్లొచ్చిన గాలి జనార్ధన్‌రెడ్డి తన స్థాయిని మరిచి, తనపై అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని, అతడొక క్రిమినల్ వ్యక్తి అని ఆరోపించారు. సండూరు క్షేత్రంలో శనివారంనాడు ఆరు చోట్ల ప్రచారసభల్లో పాల్గొన్నట్లు తెలిపిన సీఎం, వెళ్లిన ప్రతిచోట ప్రజల నుంచి గొప్ప స్పందన లభించిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అన్నపూర్ణ తుకారాం పరంగా ఓటు వేస్తామని, ప్రజల నుంచి విశ్వాసం వ్యక్తమయ్యిందని తెలిపారు. అంచనాకు మించి ప్రతి ప్రచారసభలో వేలాదిమంది ప్రజలు హాజరై తమ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపినట్లు, వందకు వంద శాతం అన్నపూర్ణ గెలుస్తుందని చెప్పారు. ఈ సందర్భంలో కార్మికశాఖ మంత్రి సంతోష్‌లాడ్, కాంగ్రెస్ అభ్యర్థి అన్నపూర్ణ, బళ్లారి ఎంపీ ఇ.తుకారాం తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# సోమశేఖర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన యేళుబెంచి కాంగ్రెస్ కార్యకర్తలు

**బళ్లారి, నవంబర్10, ప్రభాతవార్త**

జిల్లాలోని సండూరు తాలూకా తిమ్మలాపుర గ్రామంలో ఆదివారంనాడు బీజేపీ పార్టీ అభ్యర్థి బంగారు హనుమంతుపరంగా మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంలో సుమారు వంద మందికి పైగా యువకులు కాంగ్రెస్ పార్టీ బీజేపీలోకి చేరారు. యేళుబెంచి గ్రామంలోనూ కాంగ్రెస్‌కు చెందిన ముకేష్‌పాటిల్, ఖాజాసాబ్, మౌలాసాబ్, అన్వర్‌సాబ్, ముక్తర్, ఆనంద్, లింగస్వామి, శరణ, ఇ.లింగన్న, లింగరాజులు కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలోకి చేరినట్లు ప్రకటించారు. ఈ సందర్భంలో నాయకులు ఉజ్వల శ్రీధర్, ఎస్.మల్లన్నగౌడ, మోత్కర్ శ్రీనివాసరెడ్డి, ఎ.కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు. సండూరు క్షేత్రంలో ఇప్పటివరకు బీజేపీ గెలవలేదని, అయితే ఈసారి బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయమని, అనేక అవినీతి, కుంభకోణం కేసుల్లో నిండా మునిగిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిక చేసేందుకు తమ పార్టీ అభ్యర్థి బంగారు హనుమంత విధానసౌధలోకి ప్రవేశించేందుకు కమలం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# రమేష్‌కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే రాజు



రమేస్‌కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే రాజు, టిడిపి నేతలు

**శింగనమల, నవంబర్ 10 ప్రభాతవార్త**

శింగనమల మండల చిన్నమట్ల గొంది గ్రామానికి చెందిన చెనంపల్లి రమేష్ కుమార్తె దివ్యశ్రీ, అరుణ్‌కుమార్‌ల వివాహ వేడుకల్లో మడకశిర శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, నాగముని, చంద్రాయుడు, బండి వెంకటనారాయణ, రాగే పరశురాముడు, గురుగుంట్ల నారాయణస్వామి, ముంతా వెంకటేష్, కోయగూర పెద్దన్న, బండి పరశురామ్ పాల్గొన్నారు.

# ఇష్టపడి కష్టపడి చదవండి

**- మాజీ మంత్రి రఘువీరారెడ్డి**



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న దృశ్యం

**పావగడ, నవంబర్ 10 ప్రభాతవార్త**

విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి రఘువీరారెడ్డి విద్యార్థులకు సూచించారు. నందగోకుల స్నేహితుల బలగం, బోరమ్మ నాగరాజప్ప ఎడ్యుకేషనల్ రూరల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పావగడ పట్టణంలోని ఎస్ఎస్‌కె బయలురంగ మందిరంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ప్రతిభా పురస్కార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు జీవితంలో ధ్యేయం పె ట్టుకుని ఆ గురి చేరే వరకు కష్టపడి ఇష్టపడి చదవాలని అప్పుడే అభివృద్ధి చెందుతారన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యావంతులను చేయాలన్నారు. ఏ పని చేసినా మనస్ఫూర్తిగా చేసినప్పుడే విజేతలవుతామని పేర్కొన్నారు. ముందుగా బెట్టి నరసింహప్ప మాట్లాడుతూ.. ప్రతిభా పురస్కారాల వల్ల విద్యార్థులలో పోటీ తత్వం పెరిగింది అందరూ క ష్టపడి చదువుతారన్న అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. విద్యకు ప్రాధాన్యతను ఇవ్వాలని తమ పిల్లలను విద్యా వంతులను చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. గొల్ల సముదాయ విద్యార్థులకు జిల్లా, తాలూకా, గ్రామ పంచాయితీ మెంబర్ల తమ సహకారం అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ బసవ రామానంద స్వామీజీ మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యకు ప్రాధాన్యత నివ్వాలని విద్యార్థులు పట్టుదలతో విద్యను అభ్యసించినప్పుడే ఉ న్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. వృత్తి విద్యకు అధిక ప్రాధాన్యత నివ్వాలని అప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. అందరూ కలిసికట్టుగా ఉండాలని గొడవలకు, దురలవాట్లకు దూరంగా ఉండాలని సలహాలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యల్‌సి, పియుసిలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమానికి మోహన్ కుమార్, ఎస్పి చంద్రశేఖర్, హరీష్, కెపిసిసి నాగన్న, దేవరబెట్ట రిపోర్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు గ్రామ పంచాయితీ మెంబర్లను సన్మానించారు.

# పెనుకొండలో పర్యటించిన కె.ఎం.షకీల్ షఫి



పెనుకొండలో పర్యటిస్తున్న కెఎం.షకీల్ షఫి

**అనంతపురం, నవంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**

పెనుకొండ నియోజకవర్గంలోని గుట్టూరు గ్రామమునకు మత పెద్దలు మసీదు జమాత్ ఆహ్వానం మేరకు రాష్ట్ర ముతవల్లీల అధ్యక్షులు ఆల్‌హజ్ కెఎం.షకీల్ షఫి ఆదివారం పర్యటించారు. అక్కడ ఉన్న ఈద్గా ఖబరస్థాన్ సభ్యులను త్వరలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి సబితతోను, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం చేయడానికి సహకరిస్తానని షకీల్ షఫీ అక్కడ ఉన్న మత పెద్దలకు, గ్రామస్తులకు తెలియజేశారు.

# ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణం

**తాడిమర్రి, నవంబర్ 10 ప్రభాతవార్త**

తాడిమర్రి ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తు బదిలీపై వెళ్లిన నాగస్వామి, ఏఎస్ఐ వన్నప్పకు స్థానికపోలీసులు ఆదివారం సాయంత్రం వీడ్కోలు సభను నిర్వహించారు. అలాగే నూతన ఎస్ఐగా గాండ్లపెంట నుంచి వచ్చిన కృష్ణవేణికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ.. 18 నెలల పదవి కాలంలో ఎస్ఐ నాగస్వామి పలు కేసులను ఛేదించి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం హర్షనీయమన్నారు. దాదాపు 4 కోట్లు రూపాయలు విలువచేసే చోరీ అయిన ట్రాక్టర్లను రికవరీ చేసి సొంత యజమానులకు చేర్చడం జిల్లా స్థాయిలో మంచి పేరు వచ్చిందన్నారు. అలాగే గోవా మద్యం, కర్ణాటక మద్యం అక్రమంగా తరలిపోకుండా పట్టుకుని కేసులు నమోదు చేయడం మరుపురాని సంఘటన అన్నారు. అలాగే ఎమ్మెల్యే ఎలక్షన్స్ ప్రశాంతంగానిర్వహించడం ఆయన పనితనానికి నిదర్శనం అన్నారు. బదిలీ అయిన నాగస్వామి మాట్లాడుతూ.. తాడిమర్రి పోలీసుల సహకారంతోనే ఈ కేసులన్నింటినీ తాను నవిజయవంతంగా ముగించానన్నారు. తాడిమర్రి పోలీస్‌స్టేషన్ ప్రశాంతతకు మారుపేరని తన పదవి కాలంలో తాడిమర్రి పోలీస్‌స్టేషన్ మంచి గుర్తింపును ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులు మీడియా మిత్రులు ఎస్ఐ నాగస్వామికి, ఏఎస్ఐ వన్నప్పకు పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించి వీడ్కోలు పలికారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**ధర్మవరం రూరల్, నవంబర్ 10 ప్రభాతవార్త**

పట్టణంలో దుర్గమ్మ గుడి సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచరం రావడంతో ఆ స్థావరంపై ఒకటవ పట్టణ సిఐ నాగేంద్ర ప్రసాద్ తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పది మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.59,100 నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు సిఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

# బెల్ట్ షాపు మద్యం స్వాధీనం

**కంబదూరు, నవంబర్ 10 ప్రభాతవార్త**

కంబదూరు మండల వంటారెడ్డిపల్లి గ్రామంలో దాడులు జరపగా ఒక మహిళ వద్ద నుంచి 21 బెల్ట్ మద్యం బాటిల్స్‌ను ఆదివారం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ సునీల్‌కుమార్ మీడియాకు తెలిపారు. అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు మొబైల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

